

# గొర్రెలలో వ్యాధి నివారణకు టీకాలు వేయించడమే ప్రధానం

- పి ప్రావిణ్య, జిల్లా కలెక్టర్
- గొర్రెలకు ఉచితంగా నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు
- నీలి నాలుక వ్యాధితో గొర్ల కాపరులకు తీవ్ర నష్టం
- ఉచిత వ్యాధి నివారణ టీకాల ను గొర్రెల కాపరులువినియోగించుకోవాలి





శనివారం 2 ఆగస్టు 2025 పేజీలు : 10


## నిర్బంధాలతో ప్రశ్నించే గొంతులను అనచివేయలేరు

- ఇచ్చిన హామీలు అడిగితే అరెస్టులు చేస్తారా?
- ప్రజల ఇబ్బందులు ప్రభుత్వానికి పట్టవా?
- ప్రజా సమస్యల పరిష్కారానికై భాజపా ప్రజల పక్షాన పోరాడుతుంది



# అందోల్ పోరాటాల పురిటి గడ్డ





అందోల్ జోగిపేటకు గొప్ప ఘనమైన చరిత్ర ఉందని ఆందోల్ పోరాటాల పురిటి గడ్డ అని అందోలులో మీనాక్షి నటరాజన్ పాదయాత్ర సందర్భంగా మంత్రి దామోదర అన్నారు. కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా కొనసాగుతున్న మీనాక్షి నటరాజన్ పాదయాత్ర శుక్రవారము ఆందోలుకు చేరుకుంది. సంగుపేట వద్ద మొదలైన పాదయాత్రలో పాల్గొనేందుకు వేలాదిమంది కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలివచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి దామోదర అందోల్ జోగిపేట ఖ్యాతిని ఉటంకించారు.

# గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు

**సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే అంత మంచిది**

**క్రమశిక్షణ జీవితంపై లక్ష్యం ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలి**

**సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే అంత మంచిది**

**హుస్నాబాద్ ఎఎస్ఐ మణెమ్మ**

**హుస్నాబాద్, ఆగస్టు 01 (ప్రజా జ్యోతి):** గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని హుస్నాబాద్ ఎఎస్ఐ మణెమ్మ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ జిల్లా పరిషత్ హై స్కూల్ బాయ్స్ విద్యార్థులకు, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్, నూతన చట్టాల గురించి షీటీం బృందంతో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే అంత మంచిదన్నారు. చెడు అలవాట్లకు బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దు అన్నారు. సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. విద్యార్థి దశలో 16 నుండి 25 సంవత్సరాల వరకు కష్టపడి ఇష్టపడి చదివితే భవిష్యత్తు బాగుంటుందన్నారు. సోషల్ మీడియా, మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాల



కార్మికుల పనిచేసే చోట వేధింపులు, గుడ్ టచ్ బాడ్ టచ్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు, సైబర్ నేరాలు సైబర్ బెదిరింపులు, మైనర్ డ్రైవింగ్, అపరిచిత వ్యక్తుల పట్ల ఉండవలసిన జాగ్రత్త చర్యలు తదితర అంశాల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఎవరైనా ఇబ్బందులకు గురిచేసిన మీ చుట్టుపక్క ఏరియాలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన వెంటనే డయల్ 100, సిద్దిపేట షీటీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ వాసుదేవరెడ్డి, ఉపాధ్యాయులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం మహిళా కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ వికాస్ అర్హులైన వారికి ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేయాలని ధర్నా నిర్వహించిన బిజెపి నాయకులు

**రాయపోల్ మండల బిజెపి అధ్యక్షులు మంకిడి స్వామి**

**రాయపోల్ ఆగస్టు1** ప్రజా జ్యోతిఃరాయపోలు మండలం గుర్రాల సోఫా వద్ద బిజెపి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తానన్న పథకాలు రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేయాలని, ఇందిరమ్మ ఇందులో అర్హులకు ఇండ్లు కేటాయించి వారిని ప్రోత్సహించాలని రాయపోల్ మండలఅధ్యక్షులు మంకిడి స్వామి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు సందర్భంగా మంకిడి స్వామి మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా యువతకు చేయూతనిస్తుందని యువత మీసేవ కేంద్రాలలో అప్లికేషన్ పెట్టుకుంటే ప్రభుత్వనికి ఖజానా వచ్చింది కానీ దరఖాస్తు చేసుకున్న యువతకు మాత్రం ఎలాంటి చేయూతని ఇవ్వలేదని వెంటనే అర్హులైన ప్రతి యువకులకు యువ వికాస్ ద్వారా వారికి సబ్సిడీ లోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లలో కూడా అర్హులైన పేదవారికి ఇండ్లను ఇవ్వాలని ఇప్పటివరకు కడుతున్నటువంటి కొంత మంది లబ్ధిదారులఇండ్లకు కూడా మొదటి విడత ఇవాల్సిన డబ్బులు కూడా ప్రభుత్వం ఇప్పటివరకు చెల్లించలేదని వెంటనే మంజూరు చేయాలని మంకిడి స్వామి అన్నారు. అర్హులైన వారికి ఇళ్ళను ఇవ్వాలి లేనిపక్షంలో ఇల్లులేని పేదలను తీసుకువచ్చి తహసిల్దార్,ఎంపీడీవో కార్యాలయం ఎదుట



ధర్నా కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామని బిజెపి మండల అధ్యక్షులు మంకిడి స్వామి అన్నారుఈ కార్యక్రమంలో తాజా మాజీ వైస్ ఎంపీపీ రాజిరెడ్డి మాజీ మండల అధ్యక్షులు రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి గణేష్,ఉపాధ్యక్షులు నరేష్ గౌడ్ వేంకటేష్ గౌడ్,కార్యదర్శులు రాజిరెడ్డి,బాలమల్లు,లక్ష్మణ్, షాదుల్,వెంకటేష్,గౌడ మహేష్ గౌడ్,శ్రీను,స్వామి,చందు బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పారమిత ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ :** స్థానిక నగరంలోని మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో ఈరోజు ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా నూతనంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత సమన్వయకర్తలు స్కార్ఫ్ లు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ అనేది ప్రపంచంలోనే అతి పెద్ద సేవా సంస్థ. సమాజ సేవ కొరకు సిద్ధంగా ఉంటాము అనే నినాదంతో ప్రజలకు సేవ చేస్తుంది, కావున ప్రతీ విద్యార్థి ఈ కార్యక్రమంలో పాల్గొని 4 సంవత్సరాల శిక్షణ తీసుకుని గవర్నర్ రాష్ట్రపతి అవార్డులు పొంది క్రమశిక్షణ విలువలతో కూడిన జీవితాన్ని గడుపుతూ దేశసేవ చేయాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా: ఇనుగంటి ప్రసాదరావు స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థినీ విద్యార్థులకు ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పారమిత పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, వినోదరావు వి.యు.యం. ప్రసాద్, టి. ఎస్వీ. రమణ, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ ప్రశాంత్, కవిత, సమన్వయకర్తలు శ్రీనాథ్, మాళవిక,సరిత, లావణ్య, గైడ్ కెప్టెన్ రజిత, స్కౌట్స్ మాస్టర్ జిలాని లు స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.

## అథ్లెటిక్ రాష్ట్రస్థాయి పోటీలకు సిద్ధార్థ విద్యార్థి ఎంపిక

**కరీంనగర్ :** అథ్లెటిక్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా వారు స్పోర్ట్స్ స్కూల్ నందు నిర్వహించిన అథ్లెటిక్ పోటీలలో స్థానిక భగత్నగర్లోని సిద్ధార్థ విద్యాసంస్థల విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. ఈనెల 03.08.25 04.08.25 జవహర్లాల్ స్టేడియం హనుమకొండ యందు జరిగే అండర్

## ఆలయాలకు రూ.60 వేల విరాళం



**నంగునూరు( ప్రజా జ్యోతి)** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సిద్దన్నపేటలో దేవాలయాలకు యువ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి రూ.60 వేల విరాళం అందించారు. గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో బోర్ మోటార్ కోసం రూ.10 వేలు, రజక సంఘం ఆధ్వర్యంలో నిర్మించే మడేలేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి రూ.50 వేలు అందించారు. ఈ మేరకు శుక్రవారం సిద్ధన్నపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయా ఆలయాల నిర్వాహకులకు అందించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మానవ సంకల్పానికి దైవ సహాయం ఎంతో అవసరం అన్నారు. గ్రామస్థులు అందరికీ ఎల్లవేళలా దైవం సహాయ సహకారాలు అందించాలని, శక్తిని ప్రసాదించాలని వర్షాలు పడి ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని దేవుడిని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఆలయ నిర్మాణానికి సహకారం చేసిన వంగ రాజేశ్వర్ రెడ్డిని రజక సంఘం సభ్యులు, హనుమాన్ దేవాలయాల ఆలయ కమిటీ సభ్యులు శాలువతో సత్కరించి, ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంగు పురేందర్, కత్తుల జనార్ధన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, భూపతి రెడ్డి, శ్రీకర్ రెడ్డి రజక సంఘం సభ్యులు బండి ప్రశాంత్, గణేష్, పరశురాములు, మల్లేశం, తిరుపతి, ఎన్న రాజు, కాచగోని నర్సింలు, బొల్లు సంపత్, రాజు, మల్లయ్య పాల్గొన్నారు.

## నేను తప్పు చేయలేదు...

**హైదరాబాద్ :** తాను ఎలాంటి తప్పు చేయలేదని, త్వరలో అన్ని విషయాలను బయటపెడతానని సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత అన్నారు. ఆమెను పోలీసులు తమ కస్టడీకి తీసుకున్నారు. అంతకుముందు గాంధీ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆమెను నార్త్ జోన్ డీసీపీ కార్యాలయానికి విచారణ నిమిత్తం తరలించారు. గోపాలపురం పోలీసులు ఆమెను ప్రశ్నించనున్నారు. కోర్టు ఆమెను 5 రోజుల పోలీసు కస్టడీకి అనుమతించింది.గాంధీ ఆసుపత్రి వద్ద ఆమె మాట్లాడుతూ, తాను ఎలాంటి తప్పు చేయలేదని అన్నారు. ఒక ఆర్మీ వ్యక్తి తనపై తప్పుడు ఆరోపణలు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు. త్వరలో అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని ఆమె అన్నారు.సృష్టి సరోగసి అక్రమాల కేసులో డాక్టర్ నమ్రత ఏ1గా ఉన్నారు. సరోగసి పేరుతో ఆమె పలువురు దంపతులను మోసం చేసినట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఏజెంట్ల సాయంతో అసోంకు చెందిన మహిళల నుంచి పిల్లలను కొనుగోలు చేసి తీసుకువచ్చి, ఆయా దంపతులకు వారి బిడ్డలుగా అప్పగించే వారని ఆరోపణలు వున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా వీర్యం, అండాలు సేకరించి ఇతర రాష్ట్రాల్లో విక్రయించారు.

## కంటోన్మెంట్‌లో రేషన్ కార్డుల పంపిణీ పాల్గోన్న మంత్రి పొన్నం

**కంటోన్మెంట్ :** తెలంగాణ లో ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ అంశంపై సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో అర్హులైన పేద ప్రజలకు మంత్రి పొన్నం ప్రభాకర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, కలెక్టర్ హరిచందన చేతుల మీదుగా రేషన్ కార్డులను పంపిణీ చేశారు.

# అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలి

**గ్యాస్ సబ్సిడీ కోసం ఎదురు చూపులు**

**ఎమ్మెల్యే సునీత రెడ్డి**



**వెల్దుర్తి ప్రజాజ్యోతి ఆగస్టు 01** వెల్దుర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద అర్హులైన పేదలకు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయాలని, అలాగే ఏ పథకాల లో ఎంపిక కావాలన్నా ప్రభుత్వ పథకాల పొందాలన్నా,మరియు వైద్యం విషయంలో కానీ చదువు విషయంలో కానీ రేషన్ కార్డు ప్రామాణికం అన్నారు. కాబట్టి ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు తెలియజేశారు..గత ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాల కార్డులు అందజేయడం జరిగిందన్నారు. అలాగే ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిన కానీ ఇప్పటికీ చాలా గ్రామాల్లో గ్యాస్ సబ్సిడీ డబ్బులు పడడం లేదని, మరియు మహాలక్ష్మి స్కీం కింద ఇస్తానన్న మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇప్పటికీ ఒక్క మహిళకు కూడా ఇవ్వలేకపోయారని, వెంటనే ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి మహిళలకు ఇస్తానన్న 2500 రూపాయలు ఇచ్చి హామీని నిలబెట్టుకోవాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చాలా గ్రామాల్లో రెండు లక్షలకు పైన ఉన్న రైతులకు రుణమాఫీ కాలేదని, కాబట్టి ఆ టెక్నికల్ సమస్యలను పరిష్కరించి అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మరియు వర్షాకాలం వంట నాట్లు పూర్తవుతున్న దశలో యూరియా కోసం రైతులు ఇబ్బంది పడకుండా అన్ని కేంద్రాలలో యూరియాను అందుబాటులో ఉంచి రైతులకు మేలు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది.

# పరిశ్రమల కోసం రైతుల నుండి బలవంత భూసేకరణ చేయొద్దు

**2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు పరిహారం ఇవ్వాలి..**

**పరిశ్రమలో స్థానిక యువకులకు ఉద్యోగాలు ఇవ్వాలి**

**సిపిఎం పార్టీ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్**



మండలంలోని మహందాపూర్ గ్రామంలో శుక్రవారం పర్యటించారు. అందులో భాగంగా మాట్లాడుతూ మాందాపూర్ లో గల సర్వే నెంబర్ 22లో సుమారు 300 ఎకరాల భూమిని గత దశాబ్దాల కాలంగా సాగు చేసుకుని గడుపుతున్నారు అట్లాంటి రైతుల భూమిని బడా కంపెనీలకు అప్పజెప్పే ప్రయత్నం చేస్తుందని అట్ల గనుక భూములు ఇవ్వవలసి వస్తే 2013 చట్ట ప్రకారం పరిహారం ఇవ్వాలి.. ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం ఇవ్వాలి రైతుల ఒప్పందంతో భూములు తీసుకోవాలి ప్రభుత్వాలు ఇష్టం వచ్చినట్టు భూములు తీసుకుంటే ఊరుకునేది లేదు అన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో వృద్ధప్య వితంతు పెన్షన్లు రూ.2016/- ఉన్న 4016/- చేస్తామని, వికలాంగుల పెన్షన్ 3016/- నుండి రూ.6016/- ఇస్తామని ఎన్నికలలో వాగ్దానాలు చేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్కీమ్ వర్కర్లుకు, కాంట్రాక్ట్ కార్మికులకు గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు.. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే రాజయ్య,మండల కమిటీ సభ్యులు బాబురావు,శాఖ కార్యదర్శి సుధాకర్, అమృతమ్మ,రమేష్, సంజీవులు,మాజీ సర్పంచ్ శ్రీశైలం,విక్రం,రైతులు తదితరులు పాల్గొన్నారు

# త్యాగశీలుల ఆశయాల కొరకై సీపీఐ డివిజన్ నలుగోవ మహాసభ

**జాహీరాబాద్,ఆగస్టు 01( ప్రజా జ్యోతి న్యూస్)** పట్టణములో సీపీఐ పార్టీ కార్యాలయంలో శుక్రవారం డివిజన్ నలుగోవ మహాసభ జండను సీపీఐ జిల్లా కార్యదర్శి జలలొద్దిన్ ఆవిష్కరించారు. అనంతరం మహాసభ సమావేశానికి సీపీఐ డివిజన్ కార్యదర్శి కె.నర్సిములు అధ్యక్షతన




సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశానికి సీపీఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జీలలొద్దిన్ ముఖ్య అతిథిగా హాజరు కావడం జరిగింది. అనంతరం ఆయన ప్రసంగిస్తూ.ప్రపంచంలో పేద ప్రజల పక్షాన నిలిచేది ఎర్ర జండా ఒకటేనని అనునిత్యం ప్రజలకు అండగా ఉంటుందని ఆయన అన్నారు. పేద ప్రజల ఆశయాల కోసం పని చేస్తూ నిలిచిందన్నారు. గతంలో బ్రిటీష్ పాలకులకు ఎదురు నిలిచి రాజకరుల మెడలు వంచి భూస్వామ్య జెమిందారుల ను అనుగతొకి వారిని దేశం నుండి తరిమి తరిమి వెల్లగొట్టి దునేవాడిదే భూమిరా అనే నినాదంతో ముందుకు వెళ్లిన ఘనత ఎర్ర జండాలకే దాకిందని ఆయన అన్నారు వారి అడుగు జడల్లో నడుస్తూ ముందుకు సాగుతామని ఆయన అన్నారు. జరగబోయే మహాసభలో రాబోయే రెండు సంవత్సరాల బావిషత్ కార్యాచరణ రూపొందించుకుని ముందుకెళ్తాము అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలం బిస్తున్న ప్రజా వెతిరేక విధానాలపై పోరాటం ప్రారంభిస్తామని ఆయన అన్నారు గతంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు గాలికి వదిలిపెట్టి టిఆర్ ఎస్ పార్టీమీద కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీమీద టిఆర్ఎస్ తిట్టుకోవడమే సరిపోయింది కానీ వారికి ప్రజల సమస్యలు పట్టింపులేదని అన్నారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలో సీపీఐ పార్టీ బలమున్న అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని మాతో కలిసి వచ్చే పార్టీలతో కలుపుకొని ముందుకు వెళతామని ఆయన అన్నారు. కార్యక్రమంలో తంజం ఏ ఇన్సఫ్ జిల్లా అధ్యక్షులు అశ్వక్ ఉసేన్, అఫ్జల్, తజోద్దీన్, బీర్బల్, శంకర్, ఇర్ఫాన్, విశ్వనాథ్, గౌస్, వినోద్, అమీర్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటల పరిశీలన

**వ్యవసాయ అధికారి ఝాన్సీ**



**వెల్దుర్తి ప్రజా జ్యోతి ఆగస్టు 01** వెల్దుర్తి మండలం చెర్లపల్లి గ్రామంలో రైతు ఆముద ఆంజనేయులు వరి పొలంలో వ్యవసాయ అధికారి ఝాన్సీ సందర్శించారు.వరి పొలం చూసి దానికి ఆకు ముడత తెగులు సోకాయని గుర్తించారు. దీనికి కార్టాప్ హైడ్రో క్లోరైడ్ ఎకరానికి 20 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి 200లీటర్ల పిచికారి చేయాలని రైతుకు సూచించారు. రైతులు తమ పొలాలలో ఆకు ముడత తెగులు గమనిస్తే వాటికి పిచికారి చేయాలని అన్నారు.అలాగే రైతులు ఎరువులను దపా దఫా లుగా వాడాలని అన్నారు. యూరియా ఎకరానికి 60కిలోలు మాత్రమే వాడాలని, అది కూడా ప్రతి ఇరవై రోజులకు 20కిలోల యూరియా 3 దఫాలుగా వాడలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ లు మజీద్ అలీ, వందన, సాయి కిరణ్ మరియు రైతు ఆముద ఆంజనేయులు పాల్గొనారు.

## కాంప్లెక్స్ సమావేశాలను పరిశీలించిన డీఈవో రాధాకృషన్.



**చిన్నశంకరంపేట(ప్రజాజోతి)** ఉపాధ్యాయ కాంప్లెక్స్ సమావేశాలను మెదక్ జిల్లా డీఈవో రాధా కిషన్ పరిశీలించారు. శుక్రవారం చిన్నశంకరంపేట మండలం మదూర్ పాఠశాలలో ని కాంప్లెక్స్ సమావేశాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సమావేశంలో తెలుగు కు సంబంధించిన పలు విషయాలను ఉపాధ్యాయులకు తెలియజేశారు. అలాగే 10వ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థుల సామర్థ్యాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు ఎం రవీందర్, సిఆర్పి ఆంజనేయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## జనగామ ఎమ్మెల్యే పల్లా చిత్రపటానికి క్షీరాభిషేకం



**చేర్యాల ఆగస్టు1(ప్రజాజ్యోతి):**చేర్యాల పట్టణం నుండి కడవేర్గు,పెద్దరాజుపేట, నాగపురి వరకు 13 కిలోమీటర్ల రోడ్డును మంజూరుకు కృషి చేసినటువంటి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి శుక్రవారం చేర్యాల పట్టణ కేంద్రం గాంధీ సెంటర్ వద్ద బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పల్లా చేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వకుళబరణం నర్సయ్య పంతులు, మాజీ ఎంపీపీ కరుణాకర్, పచ్చిమడ్ల మానస, మంచాల కొండయ్య, జింకల పర్వతాలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికుల ఐక్య పోరాటాల ద్వారానే హక్కుల సాధన

కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లు రద్దయ్యే దాకా పోరాటం ఆగదు

సిగాచి పరిశ్రమ మృతులకు పరిహారం చెల్లింపులో జాప్యం సరికాదు

సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

**జహీరాబాద్, ఆగష్టు 01( ప్రజా జ్యోతి న్యూస్)** కార్మికులు ఐక్యంగా పోరాడితేనే హక్కులు రక్షించుకుంటామని, కార్మిక వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్లు రద్దయ్యే దాకా పోరాటం ఆగదని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. పిరమల్ పరిశ్రమ సీఐటీయూ యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం పట్టించు కోకుండా కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందన్నారు. నిత్యా వసర ధరలు పెరిగినా కార్మికుల వేతనాలు మాత్రం పెరగలేదని అన్నారు. పెరిగిన ధరలతో ఒక్కొక్క కుటుంబం పై మోయలేని భారం పడుతుందన్నారు. లేబర్ కోడ్లు అమలు చేస్తున్నారని, రాష్ట్రంలో 8 గంటల పని విధానాన్ని 10 గంటలకు పెంచటం, మహిళ లతో రాత్రి వేళ పనిచేయించే అవకాశం కల్పించటం వంటివి లేబర్ కోడ్ల అమలులో భాగమేనని వివరించారు. ఈ నేపథ్యంలో కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలన్నారు. కార్మికులను బానిసలు చేసేలా అమలు చేయాలని చూస్తున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయక పోతే కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి తీరుతామన్నారు. కార్మిక వర్గం కూలంగా నాలుగు లేబర్ కోడ్లు తీసుకు రావాలను కోవడం మోడీ దుర్మార్గమైన చర్య అన్నారు. రాబోయే కాలంలో మరింత సమర శీలంగా పోరాడడం ద్వారా మాత్రమే లేబర్ కోడ్లను రద్దు చేయించుకో గలమని ఆయన అన్నారు. అనేక పరిశ్రమలో కాంటాక్ట్




కార్మికులు, అప్రెంటిస్, అనుభవం లేని కార్మికు లతో పని చేయిస్తున్నారన్నారు. పాశ మైలారం పారిశ్రా మిక ప్రాంతంలోని సిగాచి పరిశ్రమలో గత నెల సంభవించిన ప్రమాదంలో మృతుల కుటుంబా లకు ప్రభుత్వం, యాజమాన్యం ప్రకటించిన కోటి రూపాయల పరిహారం ఇవ్వడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఒకే విడతలో చెల్లించకుండా విడతల వారీగా చెల్లించడం అంటే బాధిత కుటుంబాలను మోసం చేయడం తప్ప మరోటి కాదన్నారు. ఇప్పటికే బిక్కుబిక్కుమంటూ జీవితాలు గడుపుతున్న ఆ కుటుంబాలకు ఆర్థిక భరోసా లేక తీవ్రఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే ప్రకటించిన కోటి రూపాయల పరిహారం చెల్లించాలనీ లేని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేష్, క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్, యూనియన్ ప్రధాన కార్యదర్శి నర్సయ్య, నాయకులు మాణిక్ రెడ్డి, ప్రభు, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్బంధాలతో ప్రశ్నించే గొంతులను అనచివేయలేరు

-ఇచ్చిన హామీలు అడిగితే అరెస్టులు చేస్తారా?

-ప్రజల ఇబ్బందులు ప్రభుత్వానికి పట్టవా?

-ప్రజా సమస్యల పరిష్కారానికై భాజపా ప్రజల పక్షాన పోరాడుతుంది

**అందోలు, ఆగస్టు01, (ప్రజా జ్యోతి):** నిర్బంధాలతో ప్రశ్నించే గొంతులను అణిచివేయలేరని చౌటకూరు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్ పేర్కొన్నారు. అందోలులో మీనాక్షి నటరాజన్ పాదయాత్ర సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార దిశగా మీనాక్షి నటరాజన్ పాదయాత్ర సాగాలని, లేనిపక్షంలో పాదయాత్రను అడ్డుకుంటామని భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేసిన సందర్భంగా అందోలు, చౌటకూర్ మండల బిజెపి నాయకులను శుక్రవారం ముందస్తుగా పుల్కల్ పిఎస్ లో నిర్బంధించారు. ఈ సందర్భంగా అరెస్ట్ అయిన నాయకులు చౌటకూరు మండల బిజెపి అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్, ఆందోల్ నియోజకవర్గ కో కన్వీనర్ మహేష్గుర్ సుమన్ లు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలు గాలికి వదిలేసి కాంగ్రెస్ స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు పాదయాత్రను ప్రారంభించిందని, కాంగ్రెస్ ప్రారంభించిన జనహిత పాదయాత్ర ప్రజల హితం కోరేదిగా ఉండాలంటే పాదయాత్ర పల్లెల మీదుగా కొనసాగించాలని డిమాండ్ చేయడం నేరమన్నట్లుగా బిజెపి నాయకులను అక్రమ అరెస్టులు చేసి నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదని ప్రజల పక్షాన ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా? అని ప్రశ్నించారు. మాపల్లెల ప్రజలు ప్రయాణించే రోడ్లు చెరువులను తలపిస్తున్నాయని, మా ఇబ్బందులు మీనాక్షి నటరాజన్ దృష్టికి తీసుకువెళ్లేందుకే పాదయాత్రను మా పల్లెల మీదుగా కొనసాగించాలని డిమాండ్ చేసామని అన్నారు. ఇప్పటికైనా స్థానిక మంత్రి స్పందించి ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమస్యలు పరిష్కరించేందుకు చొరవ చూపాలని డిమాండ్ చేశారు. అరెస్టులకు నిర్బంధాలకు భారతీయ జనతా పార్టీ భయపడదని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతామని



ఉద్ఘాటించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీల అమలు కై ప్రశ్నించడం ప్రజల హక్కు అని, మీరు ఇచ్చిన ఆరుగారంటీలు అమలు చేయాలని మాత్రమే ప్రశ్నిస్తున్నామని, గొంతెమ్మ కోరికలు కోరడం లేదని అన్నారు. ప్రజల సమస్యలు ప్రస్తావిస్తే బిజెపి నాయకులను అరెస్ట్ చేయడం సమంజసం కాదని అన్నారు. గడిచిన 20 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై నమ్మకం పోయిందని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపికి పట్టం కట్టాలని చూస్తున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు, ప్రజల దృష్టిని మరల్చేందుకే మీనాక్షి నటరాజన్ ఈ పాదయాత్ర చేపట్టారని విమర్శించారు. ఎవరెన్ని పాదయాత్రలు చేపట్టినా కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని, ఎన్నికల్లో సందర్భంగా ఇచ్చిన 6 గ్యారంటీలను పూర్తి చేయడం కాంగ్రెస్ పార్టీకి సాధ్యం కాదని ఈ విషయం ప్రజలకు అర్థమైందని అన్నారు. హామీల అమలులో, సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ అవలంబిస్తున్న నాంచుడు ధోరణిని ప్రజాక్షేత్రంలో ఎండగట్టి స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ను చిత్తుగా ఓడిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అరెస్టు అయిన వారిలో మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ జగన్నాథం, చౌటకూర్ మండల అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్, ఉమ్మడి పుల్కల్ మండల మాజీ అధ్యక్షులు శివ, జిల్లా నాయకులు భూమయ్య, రామకృష్ణ, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## పశుపోషణ సేవలు మెరుగుపడేందుకు

## శిక్షణ కార్యక్రమం



ఒవ్యవసాయ నిపుణుడు మన దీప్

దిశ, చిన్నశంకరంపేట

పశుపోషణ సేవలు మెరుగుపడేందుకు సమిష్టి శ్రమతో జ్ఞానాన్ని గ్రామాలకే తీసుకు వెళ్లే దిశగా సేహగల్ ఫౌండేషన్ అడుగు వేసిందని పశు కేంద్రం సహాయకుడు కృషి సఖి బాధ్యత దారుడు కే రాఘవేందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వేటర్నరీ క్లినిక్‌లో "కృషి సఖి"లకు శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, పశువుల ఆరోగ్యం పౌష్టికాహారం గర్భాశయ శుభ్రత పాల ఉత్పత్తిని పెంచే విధానాలపై కృషి సకులకు విశ్లేషణాత్మకంగా అవగాహన కల్పించారు. గ్రామీణ మహిళలు ఈ విషయాలపై అవగాహన పెంచుకుంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కే రాఘవేందర్, వెటర్నరీ వైద్యాధికారి గీతా మాలిక, వ్యవసాయ నిపుణుడు మన దీప్, ప్రాజెక్టు సమన్వయకర్త గౌతమ్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ కార్యక్రమం.

బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ ఇస్తామని ఆశపెట్టి మోసం చేసారు.

ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు.



కొండాపూర్ ప్రజా జ్యోతి కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదలను గుర్తించి ఇంది రమ్మ ఇళ్ల పథకంతో పేదల ప్రజల అందరికీ ఇంది రమ్మ ఇళ్లు అందజేస్తుందని ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు అన్నారు. శుక్రవారం కొండాపూర్ మండల పరిధిలోని తెర్పోల్ గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్ భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు మాట్లాడుతూ ఇళ్లు లేని వారిని గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరి సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా ఇళ్లు మంజూరు అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్,గ్రామస్తులు ప్రవీణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుతో లాభాలు



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు 1** రైతులు వరి పంట కు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ పంటతో సాగు చేస్తే అధిక లాభాలు పొందవచ్చని వ్యవసాయ, ఉద్యాన వన అధికారులు సూచించారు. శుక్రవారం కౌడిపల్లి మండల పరిధిలోని మహమ్మద్ నగర్ లో 5 ఎకరాలు తునికి లో 5 ఎకరాలలో ఆయిల్ పామ్ చెట్లను నాటారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ వారికి ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్ ఫామ్ సాగు లాభాలను ఇస్తుందన్నారు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి ఉంటుందన్నారు రైతులు విభిన్న సాగుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏ ఓ స్వప్న , , ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ మౌనిక ,ఏ ఈ ఓ నరేందర్, రైతు కొర్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు

# నానో ఎరువులతో సుస్థిర దిగుబడులను




**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు 1** మండల పరిధిలోని తునికి కృషి విజ్ఞాన కేంద్రం నానో ఎరువుల ఉపయోగించే విధానం, వాటి వలన కలిగే లాభాల గురించి మెదక్ జిల్లా వ్యవసాయ విభాగం, కృషి విజ్ఞాన కేంద్రం , కోరమండల్ ఫర్టిలైజర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతులతో చర్చా గోష్టి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవ్ కుమార్ , జిల్లా వ్యవసాయ అధికారి, మాట్లాడుతూ రైతులు సాంప్రదాయబద్ధంగా ఉన్నటువంటి డిఏపి యూరియా వాడకం వల్ల పెట్టుబడి ఖర్చులతో పాటుగా నేల నీరు కాలుష్యం ఏర్పడుతుంది నూతన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించబడినటువ టి నానో ద్రవ రూపంలో ఉన్నటువంటి యూరియా , డిఏపీలను వాడినట్లయితే రైతులకు తక్కువ ఖర్చుతో రైతలు సుస్తిర దిగుబడులు పొందవచ్చని సూచించారు. అలాగే డాక్టర్ సంబాజి దత్తాత్రేయ నల్కర్, సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్, కృషి విజ్ఞాన కేంద్రం మాట్లాడుతూ రైతులు సమీకృత వ్యవసాయ విధానాలు అవలంబిస్తూ, పంట మార్పిడి చేస్తూ నేల ఆరోగ్యం పెంపొందిస్తూ అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. డాక్టర్ ఎన్ ప్రతాపరెడ్డి, శాస్త్రవేత్త మాట్లాడుతూ రైతులు మట్టి నమూనా పరీక్షల ఆధారంగా వివిధ పంటలలో సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు పాటిస్తూ తక్కువ ఖర్చుతో అధిక రాబడులు పొందాలని సూచించడం జరిగింది. అలాగే ఏడిఏ రాజ నారాయణ మాట్లాడుతూ నానో యూరియా, నానో డి.ఏ.పి విశిష్టతను రైతులకు వివరిస్తూ ఈ నానో ఎరువుల ఉపయోగించే విధానం రైతులకు తెలుపుతూ రైతులు ఈ నానో ఎరువులను విరివిరిగా వాడి మంచి లాభాలు పొందాలని సూచించడం జరిగింది. అలాగే కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ప్రతినిధి అయిన రోషన్ మాట్లాడుతూ నానో ఎరువుల తయారీ నానో ఎరువుల ఆవశ్యకత గురించి రైతులకు వివరించడం ఈ కార్యక్రమంలో కోరమండల్ ఇంటర్నేషనల్ ప్రతినిదులు భాస్కర్ రెడ్డి , సుధాకర్ రెడ్డి ,రైతులు తదితరులు పాల్గొన్నారు

# గొర్రెలలో వ్యాధి నివారణకు టీకాలు వేయించడమే ప్రధానం

పి ప్రావిణ్య, జిల్లా కలెక్టర్

గొర్రెలకు ఉచితంగా నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు

నీలి నాలుక వ్యాధితో గొర్ల కాపరులకు తీవ్ర నష్టం

ఉచిత వ్యాధి నివారణ టీకాల ను గొర్రెల కాపరులువినియోగించుకోవాలి

**సంగారెడ్డి 1, ఆగస్టు 1, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** ముందస్తు చర్యలే గొర్రెల ప్రాణాలను కాపాడుతాయని వ్యాధుల నివారణకి టీకాలు ప్రధాన సాధనమని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శుక్రవారం సంగారెడ్డి మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన గొర్రెలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గొర్రెలలో వచ్చే నీలి నాలుక వ్యాధి వల్ల గొర్రెలకాపరులు తీవ్రంగా నష్టపోతున్నారని గొర్రెల లో నీలి నాలుక వ్యాధి వ్యాప్తి చెందకుండా ఉండడం కోసం ప్రభుత్వం గొర్రెలకు కు ఉచితంగా నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నదని గొర్రెల పెంపకం దారులకు సూచించారు. నీలి నాలుక వ్యాధి వైరస్ వల్ల వ్యాప్తి చెందుతుందన్నారు. ఈ వ్యాధి సోకిన గొర్రెలకు జ్వరం రావడం నోరు వాచి నీరు వదలడం లాంటి లక్షణాలతో గొర్రెలు చివరికి మరణించడంతో గొర్రెల పెంపకం దారులు తీవ్రంగా నష్టపోతున్నారని అలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉండడం కోసం ప్రభుత్వం గొర్రెలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ఉచిత టీకాల పంపిణీ కార్యక్రమాన్ని గొర్రెల పెంపకం దారులు వినియోగించుకోవాలన్నారు. సకాలంలో తమ గొర్రెలకు నీలి నాలుక వ్యాధి టీకాలు వేయించడం వల్ల వ్యాధి నుండి తమ గొర్రెలకు రక్షణ కల్పించే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా తాళ్లపల్లి గ్రామంలో పదిమంది గొర్రెల కాపరులకు చెందిన 900 గొర్రెలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేయించాలని అధికారులకు సూచించారు. గొర్రెల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిణి వసంతకుమారి, పశు వైద్య శాఖ సహాయ సంచాలకులు, వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.గొర్రెలలో వ్యాధి నివారణకు టీకాలు వేయించడమే ప్రధానం పి ప్రావిణ్య, జిల్లా కలెక్టర్ గొర్రెలకు ఉచితంగా నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు నీలి నాలుక వ్యాధితో గొర్ల కాపరులకు తీవ్ర నష్టం ఉచిత వ్యాధి నివారణ టీకాల ను గొర్రెల కాపరులువినియోగించుకోవాలి



సంగారెడ్డి 1, ఆగస్టు 1, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- ముందస్తు చర్యలే గొర్రెల ప్రాణాలను కాపాడుతాయని వ్యాధుల నివారణకి టీకాలు ప్రధాన సాధనమని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శుక్రవారం సంగారెడ్డి మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన గొర్రెలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గొర్రెలలో వచ్చే నీలి నాలుక వ్యాధి వల్ల గొర్రెలకాపరులు తీవ్రంగా నష్టపోతున్నారని గొర్రెల లో నీలి నాలుక వ్యాధి వ్యాప్తి చెందకుండా ఉండడం కోసం ప్రభుత్వం గొర్రెలకు కు ఉచితంగా నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నదని గొర్రెల పెంపకం దారులకు సూచించారు. నీలి నాలుక వ్యాధి వైరస్ వల్ల వ్యాప్తి చెందుతుందన్నారు. ఈ వ్యాధి సోకిన గొర్రెలకు జ్వరం రావడం నోరు వాచి నీరు వదలడం లాంటి లక్షణాలతో గొర్రెలు చివరికి మరణించడంతో గొర్రెల పెంపకం దారులు తీవ్రంగా నష్టపోతున్నారని అలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉండడం కోసం ప్రభుత్వం గొర్రెలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ఉచిత టీకాల పంపిణీ కార్యక్రమాన్ని గొర్రెల పెంపకం దారులు వినియోగించుకోవాలన్నారు. సకాలంలో తమ గొర్రెలకు నీలి నాలుక వ్యాధి టీకాలు వేయించడం వల్ల వ్యాధి నుండి తమ గొర్రెలకు రక్షణ కల్పించే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా తాళ్లపల్లి గ్రామంలో పదిమంది గొర్రెల కాపరులకు చెందిన 900 గొర్రెలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేయించాలని అధికారులకు సూచించారు. గొర్రెల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిణి వసంతకుమారి, పశు వైద్య శాఖ సహాయ సంచాలకులు, వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## బిడ్డకు తల్లిపాలు శ్రేయస్కరం,,



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఆగస్టు 01:** శివంపేట మండల కేంద్రంలో మొదటిరోజు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగింది,శివ్వంపేట అంగన్వాడి కేంద్రం 2 లో సూపర్వైజర్ సంతోష పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గర్భిణీ కి పుట్టబోయే బిడ్డ కోసం తల్లిపాల ప్రాముఖ్యత తెలియజేయడం జరిగింది, ప్రతి బిడ్డకు పుట్టగానే ముర్రుపాలు పట్టించాలని అదనపు పోతపాలు పట్టవద్దని తెలిపారు, అనంతరం బాలింత గృహ సందర్శన చేసి బాలింత జాగ్రత్తలు, పిల్లల సంరక్షణ ఏ విధంగా చేసుకోవాలో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివ్వంపేట పంచాయతీ కార్యదర్శి రమాదేవి, ఆశ వర్కర్ లక్ష్మి,అంగన్వాడీ టీచర్,బాలింత తల్లులు, పిల్లలు పాల్గొన్నారు

## జి ప్లస్ త్రీ మోడల్ ఇండ్ల నిర్మాణానికి స్థలసేకరణ పనులు వేగవంతం చేయాలి

**పి ప్రావిణ్య, జిల్లా కలెక్టర్**

**టు బిహెచ్కె స్వాధీనం చేసుకోలేనివారికి మరోసారి నోటీసులు**



**సంగారెడ్డి , ఆగస్టు 1, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** జిల్లాలో ౦3 మోడల్ గృహ నిర్మాణానికి భూదాన్ భూముల గుర్తింపు చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి జిహెచ్ఎంసి పరిధిలోని మండలాలకు చెందిన రెవెన్యూ , గృహ నిర్మాణ శాఖ, జిహెచ్ఎంసి అధికారులతో శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయము లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో జిహెచ్ఎంసి పరిధిలోని మండలాలలో 3 మోడల్ గృహ నిర్మాణాల కోసం తాసిల్దార్ లు, తమ పరిధిలో భూదాన్ భూములను గుర్తించే ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. జిహెచ్ఎంసి, మున్సిపల్ పరిపాలనా పరిధిలో ఉన్న స్లమ్ ప్రాంతాలను గుర్తించి, అక్కడ నివాసిస్తున్న ప్రజలకు సురక్షితమైన 2 గృహాలు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిహెచ్ఎంసి పరిధిలో మొత్తం 5956 గృహాలు మంజూరైనట్లు తెలిపారు. జిల్లాలోని పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో 2 గృహాల కోసం ఇప్పటికే 592 మందికి గృహాలు లబ్ధిదారులకు కేటాయించబడినప్పటికీ, కొన్ని కారణాల వల్లన పరుచుకోలేకపోయిన నేపథ్యంలో వారికి మరోసారి నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అంతేకాక, గృహాలను ఇప్పటికీరంతో టూ బిహెచ్కె గృహ ప్రాజెక్టులను విజయవంతంగా అమలు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. 2 గృహా సముదాయాల నిర్వహణ బాధ్యత రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ లకు ఉండేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. అయితే ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో ఆ సంఘాలను ఏర్పాటు చేయాలనీ జిల్లా సహకార శాఖ అధికారులను ఆదేశించారు . ఈ కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి చలపతి రావు , పటాన్చెరువు నియోజకవర్గ తహసీల్దార్లు , మునిసిపల్ కమిషనర్లు ,జి హెచ్ ఏం సి అధికారులు జిహెచ్ఎంసి అధికారుల సిబ్బంది పాల్గొన్నారు .

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సామాజిక బాధ్యత

**బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలు..**

**ఆపరేషన్ ముస్కాన్- ద్వారా 126 మంది బాల కార్మికులకు విముక్తి..**

**బాలలను కార్మికులుగా పనిలో పెట్టుకున్న 81 మంది పై కేసులు నమోదు..**

**ఆపరేషన్ ముస్కాన్ ను విజయవంతం చేసిన, వివిధ శాఖలకు చెందిన అధికారులను, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**



**సంగారెడ్డి , ఆగస్టు 1 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమమే ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ అని, బాల కార్మికులకు విముక్తి కల్పించడానికి, ప్రతి సంవత్సరం జనవరి నెలలో ఆపరేషన్ స్మైల్, జూలై నెలలో ఆపరేషన్ ముస్కాన్ పేర్లతో రెండు నెలల పాటు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా బాలకార్మికులకు విముక్తి కల్పించి, పాఠశాలలకు పంపించడం జరుగుతుందని అన్నారు. గల నెల రోజులుగా అనగా జూలై 1 నుండి 31 వరకు నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా వివిధ శాఖలు పోలీసు శాఖ, చైల్డ్ లేబర్, సి.డబ్ల్యూ.సి, డి.సి.పి.యు. విద్యాశాఖ మరియు చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ మొదలైన శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి, ఆపరేషన్ ముస్కాన్- ను జిల్లా ఎస్పీ గారు అభినందించారు. ఆపరేషన్ ముస్కాన్- లో భాగంగా ఈ సంవత్సరం మొత్తం 126 మంది బాల కార్మికులను రక్షించడం జరిగింది. వీరిలో 119-మంది బాలురు, 07-మంది బాలికలు ఉన్నారని, బాలలను కార్మికులుగా పనిలో పెట్టుకున్న యజమానులపై 81 కేసులు నమోదు చేయడం జరిగిందని, అట్టి వ్యక్తులపై చట్ట రిత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న పిల్లలను పనిలో పెట్టుకున్నా, వెట్టిచాకిరికి గురి చేసినా, బలవంతంగా బిక్షాటన చేయించినా, పశువుల కాపరులుగా, కిరాణం దుకాణాలు, మెకానిక్ షాపులు, హోటళ్లు, ఇటుక బట్టీలు, పౌల్ట్రీ ఫామ్ లు ఇతర ప్రదేశాలలోనూ పని చేయించడం, చట్టరీత్యా నేరం, ఎవరైనా పై చర్యలకు పాల్పడితే అట్టి వ్యక్తులపై చట్టరిత్య క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. బాల కార్మికులు ఎవరైన కనిపించినట్లయితే చైల్డ్ లైన్ నెంబర్ 1098 లేదా డైల్ 100 కు గాని సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ అన్నారు.

# ప్రతి పోలీస్ అధికారి సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపరుచుకోవాలి



**సైబర్ క్రైమ్ నియంత్రణపై అవగాహనలో జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావ్**

**మెదక్ (ప్రజాజ్యోతి )** నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, ప్రతి పోలీస్ సిబ్బంది ఈ రంగంలో పూర్తి అవగాహన కలిగి ఉండటం అవసరమని జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావ్ అన్నారు. సైబర్ వారియర్స్ సైబర్ క్రైమ్,నియంత్రణ పై శుక్రవారం జిల్లా కార్యాలయం లో అవగాహన కల్పించారు. అందరికీ టి షర్ట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సైబర్ వారియర్స్ ని ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అప్రమత్తతే సిబ్బందికి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించమన్నారు. సైబర్ నేరాలు నిరోధించేందుకు ్ర ప్రతి కేసును సీరియస్‌గా తీసుకుని బాధితులకు తక్షణ న్యాయం జరిగేటట్లు చూడాలి. సైబర్ నేరాలపై సమగ్ర అవగాహనతోనే సమర్థవంతమైన చర్యలు తీసుకోవచ్చు. అందుకే పోలీస్ సిబ్బంది నిరంతరం నూతనమైన జ్ఞానం నేర్చుకోవాలి. ్ర సైబర్ సెల్‌ను బలోపేతం చేయాలి. ప్రతి పోలీస్ స్టేషన్‌లో సైబర్ నేరాలపై నిపుణులుగా ఏర్పడాలి. ప్రజలకు తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. 1930 మరియుం నెంబర్ ద్వారా వెంటనే ఫిర్యాదు చేయాల్సిన అవసరాన్ని ప్రజలకు తెలియజేయాలి. ్ర మెదక్ జిల్లా పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించేటటువంటి సైబర్ వారియర్స్ అందరికీ తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, హైదరాబాద్ వారి " టీ షర్ట్స్ " అందివ్వడం జరిగింది.్ర పోలీసు స్టేషన్లో సైబర్ వారియర్స్ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటారని. అవరైనా సైబర్ నేరానికి గురి అయితే వెంటనే గోల్డెన్ అవర్లో సంప్రధించినట్లు అయితే డబ్బును తిరిగి తెచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంధని అన్నారు. ్ర నూతన పద్ధతులతో సైబర్ నేరగళ్ళు ప్రజాలకు ఆశ చూపి మోసలకు పలు పడుతున్నరని కాబ్బట్టి ప్రజలు పూర్తి అవగాహనతో, అప్రమత్తంగా ఉండాలన్నారు.

## పల్లెల అభివృద్ధిపై పంచాయతీ కార్యదర్శులతో ఎంపీఓ సమావేశం.



**కొండాపూర్ ప్రజా జ్యోతి** కొండాపూర్ మండల కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులతో మండల పంచాయతీ అధికారి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎంపీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ పంచాయతీ కార్యాలయంలో రికార్డులను నిర్వహణ సరిగా ఉండాలని అలాగే గ్రామంలో శానిటేషన్ శుభ్రంగా ఉండాలని అన్నారు. గ్రామాలలో వాటర్ ట్యాంకులను శుభ్రపరచాలని ఓటర్ మ్యాపింగ్ లేదా అంశాలపై పంచాయతీ కార్యదర్శులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన యువకులు

**?మృతుని కుటుంబానికి అండగా నిలిచిన గ్రామస్తులు.**

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు 1** మండల పరిధి బూర్గుగడ్డ గ్రామానికి చెందిన మేకలకాడి నాగరాజు 40 గురువారం కౌడిపల్లి నుండి ఇంటికి వస్తున్న క్రమంలో బైక్ ప్రమాదంలో మృతి చెందాడు నాగరాజు అంత్యక్రియలు బూర్గుగడ్డలో నిర్వహించారు ఆర్థికంగా వెనుకబడిన నాగరాజు కుటుంబానికి గ్రామస్తులు గ్రామ యువకులు అండగా నిలిచారు అందరూ కలిసి ఎవరికి తోచిన సాయంగా వారు డబ్బులు పోగు చేసి వచ్చిన 63 వేల రూపాయలను నాగరాజు కుటుంబానికి అందజేశారు. గ్రామస్తులంతా నాగరాజు కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు మృతుడు నాగరాజుకు ఇద్దరు కూతుళ్లు ఒక కుమారుడు ఉన్నారు. అంత్యక్రియలు గ్రామస్తులు అండగా ఉండి నిర్వహించారు.

## దొంగకు మూడేళ్లు జైలు శిక్ష

**సిబ్బందిని అభినంధించిన జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు**



**మెదక్ (ప్రజాజ్యోతి )** డబ్బులు దొంగిలించి కత్తితో బెదిరించిన వ్యక్తికి శుక్రవారం మెదక్ జిల్లా ప్రధాన సెషన్స్ జడ్జి శ్రీమతి. జి. నీలిమ 3 సంవత్సరాల జైలు శిక్ష 1,000 రూపాయల జరిమానా విధించినట్టు జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావ్ తెలిపారు. శిక్ష పడేందుకు కృషి చేసిన సిబ్బందిని ఎస్పీ అభినంధించారు. మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి మాట్లాడుతూ సిల్వేరి విల్సన్ జాన్ అనే వ్యక్తి 2024 లో మెదక్ టౌన్ లోని రామాలయం గుడిలో షేకులు అనే వ్యక్తి వద్ద నుండి డబ్బులు దొంగిలించి పారిపోతుండగా షేకులు గట్టిగ ప్రయత్నించగా విల్సన్ అనే వ్యక్తి కత్తితో బెదిరించగా అట్టి వ్యక్తిపై విచారణ జరిపి చట్టరీత్యా చర్య తీసుకొని తమకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయగా అట్టి నేరాన్ని విచారించి అప్పటి సీఐ దిలీప్ కుమార్ కేసు నమోదు చేసి నేరస్థుడిని కోర్ట్ లో హాజరు పరుచగా ప్రస్తుత సీఐ మహేష్ సాక్షులను ప్రవేశపెట్టగా పూర్తి సాక్షాదారాలను పరిశీలించిన జిల్లా ప్రధాన సెషన్స్ జడ్జి శ్రీమతి. జి. నీలిమ ఇట్టి కేసులో నిందితుడైన సిల్వేరి విల్సన్ అనే నేరస్థుడికి 3 సంవత్సరాల జైలు శిక్ష మరియు 1 ,000/- రూ జరిమానా విదించినారు.కేసు విచారణ చేసిన అధికారులను సిబ్బంది ని ఎస్పీ అభినందించారు.

# యూరియా కొరత లేదు

**రైతు ఆగ్రో సేవా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్**



**చిన్న శంకరం పేట ప్రజాజ్యోతి, 01 ఆగస్టు :** కృతిమ ఎరువుల కొరతను సృష్టించిన... అధిక ధరలకు యూరియాను అమ్మిన... సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. చిన్న శంకరంపేట్ మండల కేంద్రంలోని తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. ఎరువుల విక్రయాలను ఈ-పాస్ ద్వారా నిర్వహిస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు. ఎన్ని ఎరువుల గోడౌన్ లు, విక్రయ కేంద్రాలలో విధిగా స్టాక్ బోర్డులు ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అన్ని ప్రాంతాలలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని అన్నారు. కృతిమ ఎరువుల కొరతను సృష్టించిన... అధిక ధరలకు యూరియాను అమ్మిన... చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ప్రస్తుత వానాకాలం సీజన్ పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా యూరియా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు సేఫ్టీ లేని పరిశ్రమలపై లేబర్ అధికారులు చర్యలు తీసుకోవాలి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి, డిమాండ్
- ఆయా పరిశ్రమలలో సేఫ్టీ పరికరాలు లేక కార్మికులు మృత్యువాత పడుతున్నారు
- ఈ ఎస్ ఐ పిఎఫ్ లేకుండా పని చేయించుకుంటున్న పరిశ్రమలపై చర్యలు చేపట్టాలి

మనోహరాబాద్, ఆగస్టు 01 ( ప్రజా జ్యోతి ) సేఫ్టీ లేని పరిశ్రమలపై లేబర్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయా పరిశ్రమలలో పనిచేసే కార్మికులు లేబర్ అధికారులపై మండిపడుతున్నారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని టి జి ఐ ఐ సి పారిశ్రామిక వాడలో కళ్ళకల్, కూచారం, ముప్పిరెడ్డిపల్లి, కొండాపూర్, పారిశ్రామిక వాడల్లో పరిశ్రమలలో పని చేస్తున్న కార్మికులకు రక్షణ పరికరాలు లేకపోవడంతో ఏదో ఒక పరిశ్రమలో మృత్యువాత పడుతున్నారు. లేబర్ ఆక్ట్ ప్రకారం పరిశ్రమలను తనిఖీ చేయాల్సిన అధికారులు సంబంధిత అధికారుల జాడే కనబడడం లేదని పలువురు కార్మికులు ఆరోపిస్తున్నారు. ఆయా పరిశ్రమలకు అనుమతులు ఇస్తున్న అధికారులు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, మైనింగ్ శాఖ, లేబర్ అధికారులు ఒక్క నెలలో ఒక్కసారైనా పరిశ్రమలను తనిఖీ చేస్తూ పరిశ్రమలలో పని చేసే కార్మికులను పరిశ్రమ యజమాన్యాలు ఎలాంటి వసతులు కల్పిస్తున్నారు. లేక ఎలాంటి రక్షణ లేకుండా పెట్టి చాకిరి చేయించుకుంటున్నారని కార్మికులతో ఏ ఒక్కరోజు సంబంధిత అధికారులు కార్మికులను అడిగి తెలుసుకున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని కార్మికుల పట్ల సద్ద చూపాలని పలు పరిశ్రమలలో పనిచేసే కార్మికులు కోరుతున్నారు. ఆయా పరిశ్రమలు కార్మికుల చేత వెట్టి చాకిరి చేయించుకుంటూ తగిన కూలి ఇవ్వకపోవడంతో కార్మికులు ఇటు పరిశ్రమ యజమానులపై అటు సంబంధిత అధికారులపై కార్మికులు మండిపడుతున్నారు. ఈఎస్ఐ, పీఎఫ్, కార్మికులకు ఈయకుండా 12 గంటల పాటు కార్మికులతో సమ దోపిడీ చేయించుకుంటున్నారు తప్ప పరిశ్రమలో పనిచేసే కార్మికులకు



న్యాయం జరగడం లేదని కార్మికులు వాపోతున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులతో తక్కువ కూలి తో 12 గంటల పాటు వెట్టి చాకిరి చేయించుకొని స్థానికులకు మొండి చేయి చూపుతున్నారని ఆయా గ్రామాల ప్రజలు మండిపడుతున్నారు. పరిశ్రమలకు భూములు తీసుకునే ముందు ప్రభుత్వాలు మాయ మాటలు చెప్పి స్థానికులకు ఉపాధి కల్పిస్తామని కల్లి బొల్లి మాటలతో మభ్యపెట్టి ఇప్పుడు స్థానికులకు మొండి చేయి చూపుతున్నారని స్థానికులను వెంటనే పరిశ్రమలలో ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానికులకు ఉపాధి కల్పించకపోతే తెలంగాణ ఉద్యమంలో స్థానికుల కార్మికుల ఉద్యమం లేవనెత్తుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం చిత్తశుద్ధితో స్థానికులకు పరిశ్రమలలో ఉపాధి కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## కృతిమ ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు

ుయూరియా కొరత లేదు

ుజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**చిన్నశంకరంపేట(ప్రజాజ్యోతి)** కృతిమ ఎరువుల కొరతను సృష్టించిన అధిక ధరలకు యూరియాను అమ్మిన సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. ఎరువుల విక్రయాలను ఈ-పాస్ ద్వారా నిర్వహిస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు. ఎన్ని ఎరువుల గోడౌన్ లు, విక్రయ కేంద్రాలలో విధిగా స్టాక్ బోర్డులు ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అన్ని ప్రాంతాలలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని అన్నారు. జిల్లాలో ప్రస్తుత వానాకాలం సీజన్ పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా యూరియా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో స్పాట్ అడ్మిషన్....

**జగదేవపూర్: ఆగస్టు 01(ప్రజాజ్యోతి)** జగదేవపూర్ మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాలలో 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఖాళీగా ఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్లు ఆగస్టు నాలుగవ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ కాట స్లీవరాజు తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ప్రిన్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని అన్నారు.

## హలో దివ్యాంగ్ చెలో హుస్నాబాద్



**కోహెడ, ఆగస్టు 01 (ప్రజా జ్యోతి)** ఒక సమాజం అభివృద్ధి చెందాలంటే నిస్సహాయులు, వికలాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువులు మొదలైనవారికి మద్దతు అత్యంత అవసరం అని ఎమ్మార్పీఎస్ మండల కో కన్వీనర్ మాంకాల రమేష్ అన్నారు. ఈ నేపథ్యంలో ఆగస్టు 13న హైదరాబాద్‌లో జరుగుతున్న వికలాంగుల మహా గర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం, హుస్నాబాద్ (ఆదివారం), మధ్యాహ్నం 2 గంటలకు, లక్ష్మి గార్డెన్, హుస్నాబాద్ లో నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. హలో దివ్యాంగ్ చెలో హుస్నాబాద్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంద కృష్ణ మాదిగ హాజరుకానునన్నారు. వికలాంగుల పెన్షన్‌ను ?4000 నుండి ?6000కు వృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువులు, బీడీ కార్మికులు, నేత కార్మికులు, గీత పెంచాలన్నారు. ప్రజలు, అన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా ఈ మహా గర్జన సభను విజయవంతం చేయాలని, వేలాదిగా తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మాంకాల నితిన్, చింతకింది బాబు తదితర నాయకులు పాల్గొననున్నారు.

# అందోల్ పోరాటాల పురిటి గడ్డ



-గాంధేయవాదాన్ని సంపూర్ణంగా విశ్వసించే పార్టీ కాంగ్రెస్
-సమాజం బాగుండాలి.. అందులో మనం ఉండాలి
-మీనాక్షి నటరాజన్ పాదయాత్ర సందర్భంగా మంత్రి దామోదర


**అందోలు, ఆగస్టు01 (ప్రజాజ్యోతి):** అందోల్ జోగిపేటకు గొప్ప ఘనమైన చరిత్ర ఉందని అందోల్ పోరాటాల పురిటి గడ్డ అని అందోలులో మీనాక్షి నటరాజన్ పాదయాత్ర సందర్భంగా మంత్రి దామోదర అన్నారు. కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా కొనసాగుతున్న మీనాక్షి నటరాజన్ పాదయాత్ర శుక్రవారము అందోలుకు చేరుకుంది. సంగుపేట వద్ద మొదలైన పాదయాత్రలో పాల్గొనేందుకు వేలాదిమంది కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలివచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి దామోదర అందోల్ జోగిపేట ఖ్యాతిని ఉటంకించారు. అందోల్ జోగిపేటకు ఘనమైన చరిత్ర ఉందని అన్నారు. మొదటి ఆంధ్ర మహాసభలు జోగిపేటలో జరిగాయని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాజశేఖర్ రెడ్డి గారి అతిపెద్ద పాదయాత్ర అందోల్ జోగిపేటలో జరిగిందని, రాహుల్ గాంధీ 'భారత్ జోడో' యాత్ర జోగిపేట మీదుగా సాగిందని, మళ్లీ ఇప్పుడు 'జనహిత' పాదయాత్ర అందోల్ జోగిపేట మీదుగా కొనసాగుతుందని అన్నారు. పాదయాత్రలకు, సేవకు, తెగింపుకు, పట్టుదలకు, ఉద్యమాలకు పర్యాయపదం అందోల్ జోగిపేట అన్నారు. నా 67 ఏళ్ల రాజకీయ ప్రస్థానం అందోల్ ప్రజల ఆశీస్సులతో ముడిపడి ఉందని, ఓడినా గెలిచినా.. గెలిచినా ఓడినా దామన్న ధైర్యం అందోల్ ప్రజలు అని, అందోల్ ప్రజలతోనే నా ప్రయాణం అని అన్నారు. దేశమంతటా తెలంగాణ మోడల్ చర్చ – రాహుల్ గాంధీకి తెలంగాణ కాంగ్రెస్ పట్ల పూర్తి విశ్వాసం – కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలు తెలంగాణ మోడల్ ను రాహుల్ గాంధీ ప్రత్యేకంగా ప్రతిచోట చెబుతూ ఉంటారని రాహుల్ గాంధీకి తెలంగాణ కాంగ్రెస్ పట్ల పూర్తి విశ్వాసం ఉందని కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. తెలుగులో మాట్లాడడానికి తాను ఇబ్బంది పడతానని అయితే తెలుగు ప్రజల మనోభావాలను అర్థం చేసుకోవడానికి ప్రత్యేకమైన భాష ఏది అవసరం లేదని, మీరు చూపించే ప్రేమాభిమానాలతో అంతా అవగతం అవుతుందని మీరు చూపిస్తున్న ప్రేమకు చాలా సంతోషిస్తున్నానని అన్నారు. వచ్చే ఎన్నికల్లో 100 సీట్లు పక్కా -టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆందోలులో జనహిత పాదయాత్ర సందర్భంగాశ టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఆఫ్ సెంచరీ కొట్టేసామని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సెంచరీ కొట్టడం పక్కా అన్నారు. జనహిత పాదయాత్రకు ఉన్న క్రేజ్ చూస్తుంటే వచ్చే ఎన్నికల్లో 100 సీట్లు పక్కా కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని అని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం వారు మీనాక్షి నటరాజన్ గురించి మాట్లాడుతూ ఉక్కు మహిళ ఇందిరా గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ ల తర్వాత మన రాష్ట్ర వ్యవహారాలు చక్క బెట్టేందుకు స్వయంగా మీనాక్షి గాంధీ గారే వచ్చారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కులగనన, ఎస్సీ వర్గీకరణ, బీసీలకు రిజర్వేషన్లు వంటి చారిత్రాత్మక నిర్ణయాలు జరిగాయన్నారు. ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, వివేక్, ఎంపీ సురేష్ షెట్కార్, ఎమ్మెల్యే డా . సంజీవ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, యువ నాయకురాలు త్రిష రాజనర్సింహ లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ పిలుపు తో వేలాదిగా తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జనహిత పాదయాత్రను విజయవంతం చేశారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన దుబ్బాక నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్

**రాయపోల్ ఆగస్టు 01 ప్రజా జ్యోతి.** దౌల్తాబాద్ మండల పరిధిలోని దీపాయం పల్లి గ్రామానికి చెందిన దేవుడి పెంటారెడ్డి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు ,దుబ్బాక నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్ పరామర్శించి మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అధైర్యపడవద్దని బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. పేదలకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న నిరుపేదల కుటుంబాలకు. పార్టీ కార్యకర్తలను ఆదుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో



మాజీ సర్పంచ్ చిక్కుడు సత్యనారాయణ, షేర్ పల్లి బందారం మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి, నాయకులు దుర్గేష్ ,జయరాం రెడ్డి నల్ల శ్రీనివాస్ చంద శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## అర్ధరాత్రి వసతిగృహాల్లో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

విద్యార్థుల వసతులపై ఆరా



**మెదక్ పాపన్నపేట (ప్రజాజ్యోతి) 01 ఆగస్టు :** పాపన్నపేట మండలం కొత్తపల్లి ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహాన్ని అదనపు కలెక్టర్ నగేష్ శుక్రవారం రాత్రి 9 గంటల సమయంలో ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా పరిస్థితి వసతి గృహంలో విద్యార్థులతో మమేకమై వారి సామర్థ్యాలను పరిశీలిస్తూ వసతి సౌకర్యాలు ఎలా ఉన్నాయి, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, అనే విషయాలను స్వయంగా విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు.కార్పొరేట్ స్థాయి ధీటుగా ప్రభుత్వ సంక్షేమ వసతి. గృహాల్లో విద్యార్థిని విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు అందుతున్నాయని మంచిగా చదువుకుని సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఈ సందర్భంగా అదరపు కలెక్టర్ ఆకాంక్షించారు.

## సిద్దిపేటకు చేరుకున్న మన ఆలోచన సాధన సమితి జెండాలు..

పాల్గొన్న సిద్దిపేట జిల్లా నాయకుడు గుడిసె ప్రభు




**లిచిన్నకోడూరు(ప్రజాజ్యోతి ఆగస్టు 1** మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపకులు అధ్యక్షులు కటకం నర్సింగ్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర , కార్యవర్గ సభ్యులు దువ్వల శ్రీకాంత్ సిద్దిపేట నియోజకవర్గం లో ఈ నేల 3 న జెండా ఆవిష్కరణ కోసం ఆర్గనైజర్స్ జెండా కిట్స్ సిద్దిపేట జిల్లా బిసి నాయకులు ప్రభు రాజ్ గంగపుత్ర కి, స్వామి కి అందించడం జరిగింది. 2దవ విడత కార్యక్రమంలో భాగంగా జెండాలు వితరణ కార్యక్రమం పాల్గొన్న రాష్ట్ర నాయకులు బిసి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల నుండి నాగపురి వరకు రోడ్డు మంజూరు.. పల్లాకు కృతజ్ఞతలు

ఎంపీటీసీ ల ఫోరం తాజా మాజీ రాష్ట్ర కార్యదర్శి గదరాజు యాదగిరి



**చేర్యాల ఆగస్టు1 (ప్రజాజ్యోతి) :**చేర్యాల మండలంలోని కడవేర్గు గ్రామంలోఎంపీటీసీ ల ఫోరం తాజా మాజీ రాష్ట్ర కార్యదర్శి గదరాజు యాదగిరి ఆధ్వర్యంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన అనంతరం స్వీట్లు పంపిణీ చేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గజరాజు యాదగిరి మాట్లాడుతూ కడవేరుగు,పెద్దరాజుపేట,నాగపురి ,శభాష్ గూడెం వరకు 13 కిలోమీటర్ల రోడ్డును మంజూరు చేయించినటువంటి పల్లా రాజేశ్వర్ రెడ్డి కి రోడ్డు మంజూరు చేయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సిద్ధులు, గ్రామ యువజన నాయకులు, సత్యనారాయణ, రఫీ, బాల నరసయ్య ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య


తిగుల్ గ్రామంలో ఘటన



**జగదేవపూర్: ఆగస్టు 01(ప్రజాజ్యోతి)** అప్పుల బాధకు యువరైతు చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది ఎస్సై కృష్ణారెడ్డి, గ్రామస్తుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బునారి నరేందర్ (34), రేవతి దంపతులు వీరికి ఇద్దరు కుమారులు ఒక కూతురు ఉన్నారు. తనకి కొద్దిపాటి వ్యవసాయం భూమితో పాటు మూడెకరాల సాగు భూమిని మరో ఇద్దరు రైతుల వద్ద కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నారు. ప్రస్తుతం పత్తి వరి పంటలను సాగు చేశారు. గత రెండు మూడు ఏళ్లుగా పంటలు పండక, పంటకు పెట్టిన పెట్టుబడి రాక అప్పులు అయ్యాయి. అలాగే పిల్లల చదువులకు కూడా అప్పులు చేశారు. సుమారు రూ. పది లక్షల అప్పులు కావడంతో తీవ్ర మానస్థానికి గురి అవుతున్న వస్తున్నాడు. వ్యవసాయంతో పాటు గజ్వేల్ మండలం అక్కారం బియ్యం గొదాములో హమాలీ కార్మికుడిగా పనిచేస్తున్నారు. వర్షాకాలం సీజన్ పంట పెట్టుబడికి పంట చిట్టి ఎత్తి పెట్టుబడి పెట్టారు. శుక్రవారం గ్రామంలో పంట చిట్టి ఉండడం చేతిలో చిల్లిగవ్వ లేకపోవడం, అప్పు పుట్టకపోవడం వల్ల మానస్థానికి గురయ్యాడు. తన పొలం వద్దకు వెళ్లి హైదరాబాదులో ఉన్న తన అన్న దేవేందర్ కు ఫోన్ చేసి తన గోడును చెప్పుకున్నారు. అన్న దేవేందర్ మనోధైర్యం కల్పించారు. అనంతరం ఫోన్ పెట్టేసి పొలంలో ఉన్న చెట్టుకు ఊరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అన్న దేవేందర్ గ్రామంలో భాస్కర్ కు ఫోన్ చేసి తమ్ముడు నరేందర్ బాధపడుతున్నాడు..పొలం వద్దకు వెళ్లి చూడమని చెప్పగా భాస్కర్, రాజు, వెంకటేశ్ కలిసి పొలం వద్దకు వెళ్లగా చెట్టుకు వేలాడుతూ కనిపించారు. వెంటనే కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి భార్య రేవతి, ముగ్గురు పిల్లలు చేరుకుని కన్నీటి పర్యంతమయ్యారు. ఎస్ఐ కృష్ణరెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని మృతి గల కారణాలను తెలుకున్నారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# ప్రతీ ఉద్యోగి జీవితంలో పదవి విరమణ సహజం

పాఠశాలకు అయిలయ్య చేసిన సేవలు మరచిపోలేనివి
సిద్దిపేట విద్యాశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి
ఆకునూరులో హెచ్ఎం ఐలయ్య పదవి విరమణ



చేర్యాల ఆగస్టు1(ప్రజాజ్యోతి): ఆకునూరు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలకు హెచ్ఎంగా దండే అయిలయ్య చేసిన సేవలు మరువలేనివని, ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి ఈ. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని ఆకునూరు జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఐలయ్య పదవి విరమణ వేడుకలను శుక్రవారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పదవి విరమణ పొందిన ఐలయ్యను శాలువాతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిద్దిపేట డీఈఓ శ్రీనివాసరెడ్డి హాజరై మాట్లాడారు. విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయుల మధ్య అందరితో కలిసి ఉద్యోగ జీవితంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనప్పటికీ మంచి మనసుతో సౌమ్యుడిగా అందరిని సమన్వయం చేస్తూ ముందుకు నడిపారని ఆయన సేవలను కొనియాడారు. పదవి కాలంలో చేసిన సేవలే గుర్తుండిపోతాయని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న ప్రతి ఒక్కరికి పదవి విరమణ తప్పదని, తాను చేసిన సేవలకు ఎప్పుడూ విద్యార్థుల, తోటి ఉపాధ్యాయుల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి రామస్వామి, చేర్యాల ఎంఈఓ రచ్చ కిష్టయ్య, కొమురవెల్లి ఎంఈఓ బి.రమేష్, ఎంపీపీ హెచ్ఎం మేడిచెల్మి అయోధ్య,టీ. శ్రీరాములు, శ్రీనివాస్, విశ్రాంత ఎంఈఓ లు మొగుళ్ళ నర్సింహా రెడ్డి, గుడ్డిపోచగల్ల రాములు, విజయలక్ష్మి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందే అశోక్, మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి, మాజీ ఎస్ఎంసి చైర్మన్ కోతి దాసు ఉపాధ్యాయులు, సీఆర్పీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పంటల దశల ఆధారంగా యూరియా

తొగుట మండల స్పెషల్ ఆఫీసర్ ఏడిఏ మల్లయ్య





**తొగుట ఆగస్టు 01 (ప్రజా జ్యోతి ):** తొగుట మండలంలోని స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఏడిఏ మల్లయ్య మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యూరియాను అందించడం జరుగుతుందని రైతులందరూ సహకరించాలన్నారు. ప్రభుత్వ సూచనల మేరకు పంటల దశలలో పంటలకు ఒకే విడత లో పూర్తిగా సరిపడా యూరియాను ఒకేసారి తీసుకుపోదామని రైతులు అడగడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి అన్నారు. యూరియాకు బదులు ప్రత్యామ్నాయంగా నానో యూరియాను వాడాలని సూచించారు.నానో యూరియా వాడడం వల్ల భూమిలో రసాయనాలు పడవని మొక్కకు అవసరం ఉన్న రసాయనాలు మాత్రమే అందుతాయని దీనివల్ల రైతులకు దిగుబడి పెరుగుతుందన్నారు. నానో యూరియాతోపాటు కలుపు మందు, చీడపురుగుల మందు పిచికారి చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఒకసారి నానో యూరియా వాడితే దాదాపుగా 20 నుంచి 25 రోజుల వరకు సామర్థ్యం పంటలపై ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజేష్, సొసైటీ సీఈఓ గంగారెడ్డి లు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

– బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మహేందర్



**జగదేవపూర్: ఆగస్టు 01(ప్రజాజ్యోతి)** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎంపికలో కాంగ్రెస్ పార్టీ అధికార పార్టీ నేతలు జోక్యం చేసుకొని అసలైన లబ్ధిదారులకు రాకుండా చూస్తున్నారని బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు మహేందర్ ఆరోపించారు. శుక్రవారం ఆయనే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్లు సరైన అర్హులకు దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబంలో భూమి ఉంటే ఆ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు రాదని చెప్పడం సరైనది కాదన్నారు. మొదటి లిస్టులో పేరు వచ్చిన అనంతరం తిరిగి ఆ లబ్ధిదారికి భూమి ఉందని ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరగదని అధికారులు చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. మధ్యతరగతి కుటుంబాలు పేద కుటుంబాలు తమకున్న కొద్దిపాటి భూమిని సాగు చేసుకుంటూ బతుకుబాటను లాగిస్తున్నారని చెప్పారు. అలాంటి పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించకపోవడం పై మండిపడ్డారు. గ్రామాలో నిజమైన అర్హులను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు అందించాలని కోరారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆసరా చేనేత దివ్యాంగ పింఛన్లు పెంచుతామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందని అధికారం వచ్చి ఇరవై నెలలు గడుస్తున్నా నేటికి పెంచింది లేదన్నారు. అలాగే నూతనంగా ఆసరా పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## గౌడన్నకి జనగామ ఎమ్మెల్యే బరోస

**చేర్యాల ఆగస్టు1(ప్రజాజ్యోతి):**చేర్యాల మండలం ముస్త్యాల గ్రామానికి చెందిన మెరుగు నర్సింహులు గౌడ్ గురువారం తాటిచెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు చెట్టుపై నుండి కింద పడి వెన్నుముకకి గాయం అయింది.ఈ విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఫోన్ లో నర్సింహులును ప్రమాదం జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకొని పరామర్శించారు. వృత్తిరీత్యా అనుకోకుండా జరిగే ఇలాంటి సంఘటనలు బాధాకరం అని బాధపడొద్దు ధైర్యంగా ఉండాలని అవసరం ఐతే మరింత మెరుగైన చికిత్స కోసం నిమ్స్ ఆసుపత్రికి వెళ్లాలని సంబంధిత వైద్యులతో తను మాట్లాడి చికిత్స అందిస్తానని భరోసా కల్పించారు.

## గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ యూత్ వింగ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా శ్యామ్ సుందర్ రెడ్డి

**కరీంనగర్ :** యువతకు ఆదర్శంగా నిలిచే లక్ష్యంతో, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ యూత్ వింగ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా వి. శ్యామ్ సుందర్ రెడ్డిని నియమించింది. సంస్థ గౌరవ ప్రచారక చైర్మన్ మాజిద్ ఖాన్ ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని వెల్లడించారు. శ్యామ్ సుందర్ రెడ్డి అంకితభావం, ఆయనకున్న నాయకత్వ లక్షణాలు యూత్ వింగ్ను సరికొత్త శిఖరాలకు తీసుకెళ్తాయని సంస్థ విశ్వసిస్తోంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గాంధీ సిద్ధాంతాలను యువతకు చేరువ చేయడం నా ప్రధాన లక్ష్యం. ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ, సంస్థ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాను, అని అన్నారు. ఆయన పదవీకాలం ఒక సంవత్సరం పాటు ఉంటుంది, కానీ ఆయన నిబద్ధత, పనితీరు ఆధారంగా దీనిని పొడిగించే అవకాశం ఉంది. ఈ నియామకం పట్ల సంస్థ తరఫున శ్యామ్ సుందర్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

# -రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టాలి



-నేషనల్ కిసాన్ కాంగ్రెస్ కో ఆర్డినేటర్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

-మహారాష్ట్ర లో నేషనల్ కిసాన్ కాంగ్రెస్ సమావేశంలో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**తొగుట ఆగస్టు 01 (ప్రజా జ్యోతి ):**రైతు సమస్యలపై అవగాహన ఉన్నవారినే కోఆర్డినేటర్లుగా ఎన్నుకోవాలని సూచన మహారాష్ట్ర లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలంటే ఆ రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించాలని నేషనల్ కిసాన్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కిసాన్ కాంగ్రెస్ నాయకులకు సూచించారు. శుక్రవారం ముంబైలోని తిలక్ భవన్ లో మహారాష్ట్ర పిసిసి అధ్యక్షుడు హర్షవర్ధన్ తో నేషనల్ కిసాన్ కాంగ్రెస్ సమావేశంలో పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి. మాట్లాడుతూ మహారాష్ట్ర లో రైతుల ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని, దేశంలో రైతు ఆత్మహత్యలు సగటున మహారాష్ట్ర లోనే ఎక్కువగా జరుగుతున్నాయని, రైతులకు ఉన్న ఇబ్బందులను గ్రహించి వారి సమస్యల పరిష్కారానికి తగిన సలహాలు సూచనలు చేసి వారిని వృద్ధిలోకి తీసుకొని రావడానికి ప్రణాళికా బద్దంగా ముందుకు వెళ్లాలని కిసాన్ కాంగ్రెస్ ఇన్చార్జి లుగా ఎన్నిక చేసే ముందు వారికి రైతుల సమస్యల పట్ల అవగాహన కలిగి ఉన్న వారిని సూచించినట్లయితే వారి సేవలను సరియైన విధంగా సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను మహారాష్ట్ర ప్రజలకు తెలియజేస్తూ మహారాష్ట్ర లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే రైతులకు ఎలా మేలు జరుగుతుందో వారికి అవగాహన కల్పించినప్పుడు రాష్ట కాంగ్రెస్ పార్టీ పట్ల నమ్మకం ఏర్పడి మహారాష్ట్ర లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం సులువవు తుందన్నారు. రాబోయే రోజుల్లో కిసాన్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ లతో మరిన్ని సమావేశాలు ఏర్పాటు చేసి సలహాలు సూచనలు తీసుకుంటామన్నారు. బాలగంగాధర్ తిలక్ కు నివాళులు అర్పించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం బాలగంగాధర్ తిలక్ జయంతి సందర్భంగా ముంబైలోని తిలక్ భవనంలో నేషనల్ కిసాన్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి బాలగంగాధర్ తిలక్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం నా జన్మహక్కు అని చాటిన జాతీయోద్యమ పిత బాలగంగాధర్ తిలక్ స్ఫూర్తి భారతీయులందరిలో ప్రతినిత్యం సజీవంగా ఉందన్నారు. వ్యక్తి స్వాతంత్ర్యం, భావ స్వాతంత్ర్యం కోసం తిలక్ పరితపించారని, ఆలాంటి దేశభక్తుడు అందించిన స్ఫూర్తితో ప్రాథమిక హక్కుల పరిరక్షణ, పౌరహక్కుల సాధనే మనందరి లక్ష్యం కావాలని, అదే లోకమాన్యుడికి మనం అందించే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర పిసిసి అధ్యక్షుడు హర్షవర్ధన్, ప్రకాష్ గాలే, ప్రధాన కార్యదర్శి అనంత్ మొహద్, జాతీయ కోఆర్డినేటర్ జీవన్ దత్త, ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పెంచాలి






**సిబ్బంది సమయపాలన పాటించాలి**

**డి ఎం హెచ్ ఓ డాక్టర్ ధనరాజ్**

**నంగునూరు ( ప్రజా జ్యోతి) ప్రభుత్వ** ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై ప్రజలకు నమ్మకం కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్ అన్నారు. శుక్రవారం నంగునూరు మండలం రాజగోపాలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తో పాటు, సిద్దిపేటలోని మలేరియా యూనిట్, బస్తి దావఖాన ను తనిఖీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మంచి వైద్యం అందేలా చూడాలని అన్నారు. గర్భవతులకు, పిల్లలకు అందించాల్సిన వ్యాధినిరోధక టీకాలను సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో ప్రస్తుత వర్షాకాలం సీజన్లో వచ్చే సీజనల్ వ్యాధులపై అవగాహన పెంచాలని సూచించారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వాసుపత్రిలో ప్రసవాలు జరిగేలా ప్రత్యేక కార్యచరణ చేపట్టాలన్నారు. అన్ని పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో లభిస్తున్నాయన్న విషయం ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని మెడికల్ స్టోర్, ల్యాబ్, ఓపి, సిబ్బంది హాజరు శాతాన్ని పరిశీలించారు. సిద్దిపేట ఫైలేరియా ఆసుపత్రిలో చేపడుతున్న సేవలపై స్థానిక వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సీజన్ లో వచ్చే వ్యాధులను అరికట్టడంలో ముందు జాగ్రత్త చర్యలు ఏం తీసుకుంటున్నారని సిబ్బంది ద్వారా తెలుసుకున్నారు. డిఎంహెచ్ ఓ వెంట ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ యాదవ్, డాక్టర్ సరిత,డాక్టర్ దివ్యశ్రీ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## 5 సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడిలోనే కొనసాగించాలి.

ప్రి ప్రైమరీ పేరుతో ప్రభుత్వ పాఠశాలలో చేర్చుకోవడం ఆపాలీ.



**తొగుట ఆగస్ట్01( ప్రజా జ్యోతి ):** సిద్ధిపేట జిల్లా తొగుట మండలంలోనీ వివిధ గ్రామాలలో 5 సంవత్సరాల లోపు అంగన్వాడి పిల్లలను ప్రి ప్రైమరీ పేరుతో ప్రభుత్వ పాఠశాలలో చేర్చుకోవడం ఆపాలనీ కోరుతూ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)ఆద్వర్యంలో మండల విద్యా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందించారు. అనంతరం అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ నాయకురాలు, సీఐటీయూ తొగుట మండల కన్వీనర్ వసంత మాట్లాడుతూ ఐసిడిఎస్ అంగన్వాడీ సెంటర్ పరిధిలో ప్రభుత్వ నిబంధన ప్రకారం పౌష్టికకారం అందించడం కొరకు ఐసిడిఎస్ ఏర్పడిందనీ తెలిపారు.ఐదు సంవత్సరాల వరకు పిల్లలను అంగన్వాడీలోనే కొనసాగించాలని,పౌష్టికాహారాన్నీ అందించాలని నిబంధన ఉన్నదనీ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రీప్రైమరీ పేరుతో ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేయడం సరైంది కాదన్నారు.ప్రస్తుతం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో 5 సంవత్సరాల లోపు చిన్నపిల్లలను ప్రీ ప్రైమరీ పేరుతో ప్రభుత్వ పాఠశాలలో చేర్చుకోవడం వలన అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుందనీ ఆవేదన వ్యక్తం చేశారు.దీనివలన చిన్న పిల్లలలో పౌష్టికాహార లోపం పెరుగుతుందని మరియు అంగన్వాడి ఉద్యోగులకు మరియు ఐసిడిఎస్ సేవలకు భద్రత లేకుండా పోతుందనీ అన్నారు.కావున పై విషయాలను పరిశీలన చేసి 5 సంవత్సరాల లోపు పల్లలను అంగన్వాడీ కేంద్రాలలోనే కొనసాగే విధంగా సహకరించగలరని అధికారులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లు తదితరులు పాల్గొన్నారు.అంగన్వాడీ టీచర్ లు రాణి, రేణుక,విజయ, రజిత,మరియారాని, రేణుక, పద్మ, భారతమ్మ, సుమలత,భాగ్య,తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ కొత్తపల్లిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ 45 వాహనాలు స్వాధీనం

**కరీంనగర్ :** కరీంనగర్ కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని, కొత్తపల్లి కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్లో పలు అంశాలపై తనిఖీలు కొనసాగినవన్నారు. పాత నేరస్థులు అద్దెకు ఇల్లు తీసుకుని నివసిస్తున్నారా అని ఆరాదీశారు. సరైన ధృవపత్రాలు లేని 45 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటిలో 43 బైకులు, రెండు ఆటోలు ఉన్నాయి. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు స్థానిక ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.

**సైబర్ నేరాలపై అవగాహన:** నేరాలు జరుగుతున్న తీరును వివరించి, సైబర్ నేరానికి గురైనట్లయితే వెంటనే స్పందించి, నేరం జరిగిన గంట లోపల 1930 నంబర్కు ఫోన్ చేయడం ద్వారా తస్కరించబడిన సొమ్మును ఫ్రీజ్ చేసి తిరిగి పొందవచ్చని తెలిపారు.

మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై హెచ్చరిక:

మాదక ద్రవ్యాలను దుర్వినియోగం చేయడం, వాటిని అక్రమంగా రవాణా చేయడం, అమ్మకం, వినియోగించడం చట్ట ప్రకారం నేరం అని పోలీసులు స్పష్టం చేశారు. అంతేకా కుండా, వాటి వలన కలిగే దుష్పరిణామాలపై స్థానికులకు అవగాహన కల్పించారు.